నేటి దినపత్రిక
సూర్య
18 వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
బుధవారం | 18 డిసెంబర్ 2024 | పేజీలు 8

# కోర్టు కేసులు త్వరితగతిన పరిష్కరించండి

## మేయర్ స్రవంతి జయవర్ధన్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :**
నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయం లోని మేయర్ ఛాంబర్ నందు నగరపాలక సంస్థకు సంబంధించిన కోర్టు కేసులు లకు సంబంధించి లీగల్ సెల్ విభాగంతో మేయర్ స్రవంతి జయవర్ధన్ మంగళవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. నగరపాలక సంస్థకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని మేయర్ అధికారులకు సూచించారు. ఈ సమీక్షలో మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు రంగారావు, నాగేశ్వరరావు, మేనేజర్ ఇనాయతుల్లా, సూపరింటెండెంట్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# విచ్చలవిడిగా బెల్ట్




***అనంతసాగరం, మేజర్‌న్యూస్ :***
అనంతసాగరం మండలంలో బెల్టుషాపుల జోరు కొన సాగుతోంది. మండలంలో సోమశిల, అనంతసాగరం, రేవూరు, గ్రామాల్లో వైన్ షాపులు ఉన్నాయి. ఒక్కో వైన్‌షాప్ సమీపంలోని ప్రతి గ్రామంలోనూ రెండుకు మించే బెల్ట్ షాపులు ఉన్నాయి. గ్రామాల్లో కూల్ డ్రింక్ షాపులు,పెట్రోలు షాపుల మాటున గుట్టుచప్పుడు కాకుండా దందా సాగిస్తున్నారు. మద్యం ప్రియులకు కావాల్సిన ప్రతి బ్రాండ్ వైన్‌షాపుల్లో దొరకపోయినా బెల్టులు ఉన్నచోట తప్పక దొరుకుతుంది. కాకపోతే షాపులో ఉన్న ఎమ్మార్పీ రేటు కంటే రూ.30 నుండి రూ.50 ధర అధికంగా వెచ్చించాల్సి వస్తుందని మందుబాబులు వాపోతున్నారు. ఇక మరికొన్ని చోట్ల ఏకంగా బెల్ట్‌షాపుల నిర్వహణకు వేలంపాట నిర్వహించడం సరికొత్త పోకడకు తెరలేపింది. అధికార పార్టీలో ఉన్న ఓ స్థాయి నాయకుల సమక్షంలోనే వేలంపాట నిర్వహించడం గమనార్హం. బెల్ట్ షాపులపై సమగ్ర నిఘా ఉంచాల్సిన అధికారులు ఎన్ని షాపులు ఏర్పాటైతే అంత మనకే మేలు అనే మహా దానందంలో ఉన్నారన్న విమర్శలు తీవ్రంగా వినవస్తున్నాయి. పేద వారి జేబులకు అధిక రేట్లు చిల్లులు పడేలా చేస్తుంటే, వైన్‌షాపు యజమానులకు నష్టాన్ని కలిగిస్తోంది. ఇకనైనా అధికారులు వాటిపై దృష్టి సారించి చర్యలు చేపట్టాలని సర్వత్రా కోరుతున్నారు.

## చరిత్రలో నిలిచిపోయేలా..

# నెల్లూరును అభివృద్ధి చేసుకుందాం

- పండుగ వాతావరణంలో నుడా చైర్మన్‌గా కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ప్రమాణ స్వీకారం
- నర్తకి సెంటర్ నుంచి వేలాది అభిమానుల నడుమ నుడా కార్యాలయం వరకు సాగిన ర్యాలీ..
- భారీ గజమాలతో కోటంరెడ్డిని ఘనంగా సన్మానించిన అభిమానులు..
- ప్రమాణ స్వీకారం అనంతరం కోటంరెడ్డికి ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపిన హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ..
- నా తమ్ముడు ప్రమాణ స్వీకారానికి రాలేక పోయినా.. కోటంరెడ్డి నా గుండెల్లో ఉంటారంటూ బాలకృష్ణ వెల్లడి..





## జిల్లా ఇంచార్జ్ మంత్రి ఫరూక్ వెల్లడి

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :**
నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ ఆథారిటీ (నుడా) ద్వారా చరిత్రలో నిలిచిపోయేలా జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర న్యాయ, మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ సూచించారు. మంగళవారం నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ ఆధారిటీ చైర్మన్‌గా కోటంరెడ్డి శ్రీనివాసుల రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. తొలుత నగరంలోని నర్తకి సెంటర్ నుండి రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, ఆర్‌టిసి జోనల్ చైర్మన్ సురేష్ రెడ్డి తోడుగా అశేష అభిమానులు, వేలాది కార్యకర్తలు

-మిగతా 2లో

# విద్యుత్ పొదుపు చేయాలి

## జాయింట్ కలెక్టర్ కార్తీక్



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :**
ప్రజల దైనందిత జీవితంలో నిత్యావసరమైన విద్యుత్తును పొదుపు చేయాల్సిన ఆవశ్యకత ప్రతి ఒక్కరిపై ఉందని జేసీ కె.కార్తీక్ తెలిపారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల సందర్భంగా మంగళవారం నగరంలోని విద్యుత్ భవన్ నుండి కస్తూర్బా కళాక్షేత్రం వరకు విద్యుత్ ఉద్యోగులు ఇంధన పొదుపు నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని జేసీ కార్తీక్, విద్యుత్ శాఖ ఎస్ఈ విజయన్‌తో కలిసి జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యుత్ పొదుపు గురించి ప్రజలందరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. అనునిత్యం ఇంటిలో, కార్యాలయంలో, పరిశ్రమల్లో విద్యుత్‌ను అవసరం మేరకే వాడుకోవాలని, అనవసర సందర్భాల్లో విద్యుత్తును ఉపయోగించకుండా ఉండాలన్నారు. ప్రస్తుతం వినియోగిస్తున్న విద్యుత్ ఉపకరణాల స్థానంలో 5 స్టార్ రేటింగ్ కల్గి తక్కువ విద్యుత్తును ఉపయోగించుకునే వాటినే వినియోగించాలన్నారు. తద్వారా విద్యుత్ ఆదా అవుతుందన్నారు. ర్యాలీలో విద్యుత్ ఉద్యోగులు 'విద్యుత్ పొదుపును పాటిద్దాం - నిరంతర కాంతి ని పొందుదాం, కరెంటు ఆదా చేద్దాం - భావితరాలకు అందిద్దాం, ఒక యూనిట్ విద్యుత్ ఆదా - రెండు యూనిట్ల విద్యుత్ ఉత్పత్తితో సమానం' అనే నినాదాలతో హెూరెత్తించారు.

## ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్

# కేబినెట్ ఆమోదం

- త్వరలో విధి విధానాలు
- రెవెన్యూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి
- రాష్ట్ర పురపాలక శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ
- కలెక్టరేట్‌లో పలు శాఖల పనితీరుపై అధికారులతో మంత్రులు సమీక్ష



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** భూ ఆక్రమణలు జరగకుండా ప్రభుత్వం ల్యాండ్ గ్రాబింగ్ చట్టం తీసుకువచ్చిందని, దీనికి సంబంధించిన నియమ నిబంధనలు రూపొందిస్తున్నట్లు జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఎన్ఎండీ ఫరూక్ చెప్పారు. మంగళవారం మధ్యాహ్నం నెల్లూరు కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ హాలులో జిల్లా మంత్రులు

-మిగతా 2లో

### చరిత్రలో నిలిచిపోయేలా..

# నెల్లూరును అభివృద్ధి చేసుకుందాం

(మొదటి పేజీ తరువాయి)

వెంట రాగా భారీ ర్యాలీగా నుడా కార్యాలయానికి కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి చేరుకున్నారు. అభిమానుల కేరింతలు, ఆనందోత్సాలా నడుమ ఈ భారీ ర్యాలీ జరిగింది. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి విశిష్ట అతిధులుగా రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, సర్వేపల్లి, ఉదయగిరి, కావలి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కాకర్ల సురేష్, దగుమాటి వెంకటకృష్ణా రెడ్డి హాజరయ్యారు. అతిధులకు ఘన స్వాగతం పలికిన నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్, నుడా వీసీ సూర్యతేజ అనంతరం నుడా చైర్మన్‌గా కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి చేత ప్రమాణ స్వీకారం చేయించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక సభలో జిల్లా ఇన్చార్జి మంత్రి ఫరూక్ మాట్లాడుతూ.. గతంలో తాను మున్సిపల్ వ్యవహారాల శాఖ మంత్రిగా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో హైదరాబాద్ అభివృద్ధిలో భాగస్వామినయ్యానని, అదేవిధంగా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీల ద్వారా రాష్ట్రంలోని నగరాలు, పట్టణాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. అందరి సహకారంతో నెల్లూరు జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలని నుడా చైర్మన్‌కు సూచించారు. కార్యకర్తగా పార్టీ అభివృద్ధికి కష్టపడినందునే పదవి వరించిందన్నారు. రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ.. అన్ని రంగాల్లో నెల్లూరు జిల్లా సమగ్రాభివృద్ధి సాధనే లక్ష్యంగా నుడా పనిచేయాలన్నారు. నుడా పరిధి జిల్లా అంతటా ఉన్నందున అన్ని నియోజకవర్గాల అభివృద్ధి బాధ్యత నుడా చైర్మన్‌పై ఉందన్నారు. నుడా అభివృద్ధికి ఏర్పాటు చేసిన మాస్టర్ ప్లాన్ ప్రకారం నెల్లూరు నగరాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. రోజురోజుకీ పెరుగుతున్న పట్టణీకరణకు అనుగుణంగా ప్రజలను అభివృద్ధిలో భాగస్వామ్యం చేయాలన్నారు. అలాగే టిడ్కో ఇళ్ల సముదాయంలో ఆలయాల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ.. రాష్ట్రంలో 123 మున్సిపాలిటీలు, 21 అర్బన్ అథారిటీలు ఉన్నాయన్నారు. పట్టణ జనాభా 34 శాతం వృద్ధితో ఎప్పటికప్పుడు పెరుగుతుందన్నారు. అందుకనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం టౌన్ ప్లానింగ్ అనుమతుల్లో ప్రజలకు అనుకూలమైన విధి విధానాలు రూపకల్పన చేస్తుందని, త్వరలోనే ఖరారు చేసి విడుదల చేస్తామన్నారు. సంపద సృష్టి ద్వారా మాత్రమే అభివృద్ధి సాధ్యమన్నారు. రాష్ట్రంలోని అన్ని అర్బన్ అథారిటీలకు జాయింట్ కలెక్టర్లను వైస్ చైర్మన్లుగా నియమించామన్నారు. నెల్లూరు నగరానికి అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించి రాష్ట్రంలోనే మోడల్ సిటీగా తీర్చిదిద్దుటకు తనవంతు కృషి చేస్తానన్నారు. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ.. నందమూరి బాలకృష్ణకు కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి అంటే ఎంతో అభిమానం ఉందన్నారు. సొంత అన్నదమ్ముల కంటే ఎక్కువగా కోటంరెడ్డిని బాలకృష్ణ అభిమానిస్తారని వెల్లడించారు. కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి నెల్లూరు జిల్లా బాలకృష్ణ అంటూ వ్యాఖ్యానించారు. మంత్రి నారాయణ సహకారంతో నెల్లూరుకి ఔటర్ రింగ్ రోడ్డు వచ్చేలా నుడా చైర్మన్ కృషి చేయాలని పిలుపునిచ్చారు. చెట్లను పెంచడంపై దృష్టి పెట్టి పర్యావరణాన్ని కాపాడాలని సూచించారు. అమరావతి అభివృద్ధికి పెడుతున్న వేల కోట్ల రూపాయలలో కొంత భాగాన్ని నెల్లూరు అభివృద్ధికి కూడా కేటాయించేలా చూడాలంటూ మంత్రి నారాయణని కోరారు. నుడా చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ.. ఐ లవ్ నెల్లూర్ నినాదంతో పరిశుభ్రమైన, సుందరమైన నెల్లూరును తీర్చిదిద్దటానికి, అదేవిధంగా జిల్లా మంత్రుల సహాయ సహకారాలతో నుడా పరిధిలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తామన్నారు. ప్రస్తుత పదవి కార్యకర్తలు పెట్టిన భిక్ష మాత్రమేనని, ఇందుకు సహకరించిన కూటమి నాయకులకు తన కృతజ్ఞతలన్నారు. అదేవిధంగా పార్టీలకతీతంగా నెల్లూరు జిల్లాకు విశేష సేవలు అందించిన మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆనం వివేకానంద రెడ్డి, మంగమూరి శ్రీధర కృష్ణారెడ్డి, మాగుంట పార్వతమ్మ, అలాగే నాయకులు వెన్నెలకంటి రాఘవయ్య, ఉగ్గాల



రాజేశ్వరమ్మ విగ్రహాలను నెల్లూరు నగరంలో ప్రతిష్ఠించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమం చివరలో అగ్రశ్రేణి నటులు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నుడా చైర్మన్‌కు ఫోను చేసి తమ శుభాకాంక్షలు తెలియజేశారు. సీనియర్ మంత్రుల సహకారంతో జిల్లాను మరింత అభివృద్ధి పథంలో నడపాలని శ్రీనివాసులరెడ్డికి సూచించారు. అలాగే కార్యకర్తలకు పార్టీ అన్నివేళలా అండగా ఉంటుందని తెలిపారు. ఈ సంభాషణ అంతా మైకు ద్వారా ప్రజలందరికీ వినిపించడంతో ఒక్కసారిగా అభిమానుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. కార్యక్రమంలో మాజీ కేంద్ర మంత్రి, టీటీడీ బోర్డు సభ్యులు పనబాక లక్ష్మి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, చేజర్ల వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ జెడ్పి చైర్మన్ చెంచల్ బాబు యాదవ్, మాజీ ఎమ్మెల్యేలు దివి శివరాం, కొమ్మి లక్ష్మయ్య నాయుడు, ఇతర టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ కేబినెట్ ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

ఆనం రామనారాయణరెడ్డి, పొంగూరు నారాయణ, కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణకాంత్‌తో కలిసి ఆయన రెవెన్యూ, ఇరిగేషన్, వ్యవసాయం, డ్వామా, ఆర్అండ్‌బి, పంచాయతీరాజ్ శాఖల పనితీరుపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వం చేపట్టిన రీసర్వేలో తప్పులు, భూ కబ్జాలతో రైతులు, ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారన్నారు. రైతుల పాస్‌పుస్తకాలు, హద్దురాళ్లపై జగన్ బొమ్మలు వేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారన్నారు. సుమారు పది లక్షల కోట్లకు పైగా అప్పులు మిగిల్చిపోయారన్నారు. ఆ అప్పులకు అసలు, వడ్డీ చెల్లించాల్సి వస్తుందని, వీటిని సరిచేసుకోవడానికే తమకు సమయం సరిపోతుందన్నారు. రెవెన్యూ భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తమ ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను అన్ని గ్రామాల్లో నిర్వహిస్తుందన్నారు. ఈ సదస్సుల్లో వచ్చిన భూ సమస్యలను జిల్లాస్థాయిలోనే పరిష్కరించాలని కలెక్టర్, జేసీకి సూచించారు. పరిష్కారం కాని సమస్యలను నిర్దిష్ట గడువులోగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలన్నారు. గత ప్రభుత్వం చేసిన భూ ఆక్రమణల నుంచి ప్రజలను కాపాడేందుకు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను తమ ముఖ్యమంత్రి రద్దు చేసి ప్రజల భూములకు రక్షణ కల్పిస్తూ నూతన చట్టం ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్‌ను తీసుకొచ్చినట్లు చెప్పారు. గత ఐదేళ్లు దెబ్బతిన్న రోడ్లకు తట్టెడు మట్టి కూడా వేయలేదన్నారు. తమ ప్రభుత్వం ఆర్అండ్‌బి రోడ్లపై గుంతలు లేకుండా చేయడానికి జిల్లాకు 20కోట్ల నిధులు మంజూరు చేసిందని, జనవరి 15లోగా వీటిని పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. పంచాయతీరాజ్‌శాఖ ఆధ్వర్యంలో 67కోట్లతో 1157 సిసి రోడ్డు నిర్మాణాలు జరుగుతున్నాయని చెప్పారు.

తెలుగుదేశం పార్టీలో మంచి కార్యకర్తలుగా పనిచేసిన అబ్దుల్ అజీజ్‌కు, కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డికి ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు సముచిత పదువులు ఇచ్చారని, అందుకు సీఎంకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు మంత్రి ఫరూక్ చెప్పారు.



దేవాదాయశాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి మాట్లాడుతూ.. రెవెన్యూ సదస్సులో ఎండోమెంటు భూసమస్యల పరిష్కారానికి కూడా సత్వర చర్యలు చేపట్టాలని చెప్పారు. ఉపాధిహామీ నిధుల కేటాయింపు గురించి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో చర్చించామని, ఫిబ్రవరి, మార్చి నెలల్లో ఉపాధిహామీ మిగులు నిధులను అవసరమైన ప్రాంతాలకు కేటాయిస్తామని డిప్యూటీ సీఎం చెప్పినట్లు మంత్రి ఆనం అన్నారు.

మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ.. ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ కేబినెట్ ఆమోదం పొందిందని, ప్రభుత్వం నియమ నిబంధనలు రూపొందిస్తుందని, త్వరలోనే ఈ చట్టం అమలులోనికి రానున్నట్లు చెప్పారు.

కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ.. రాళ్లపాడు రిజర్వాయర్ నుంచి రైతులకు పూర్తిస్థాయిలో నీటిని నేటి నుంచి అందించడానికి అన్ని చర్యలు చేపట్టామన్నారు. ఇక్కడి రైతులకు 130 క్యూసెక్కులు ఇస్తే రైతుల చివరి భూములకు కూడా నీరు అందుతాయని, రిజర్వాయర్ నుంచి 80 నుంచి 100 క్యూసెక్కుల నీటిని ఇప్పటికే అందిస్తున్నామని చెప్పారు. నేటి నుంచి పూర్తిస్థాయిలో అందిస్తామని కలెక్టర్ చెప్పారు. బ్యాకమ్ అనే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం కలిగిన జర్మనీ కంపెనీతో చర్చించి రిజర్వాయర్ గేట్లను తెరిపించేందుకు చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ చెప్పారు. జిల్లాలో ఎక్కడెక్కడ ఇలాంటి సమస్యలు ఉన్నాయో వాటన్నింటిని గుర్తించి సమస్యలు లేకుండా చూస్తామన్నారు. సాగునీటి సంఘాల ఎన్నికలను విజయవంతంగా నిర్వహించామని, ప్రాజెక్టు కమిటీలకు కూడా ఈనెల 21న ఎన్నికల నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో ఎరువులు ప్రస్తుతానికి సరిపడ అందుబాటులో ఉన్నాయని, వరిసాగు ఎక్కువగా ఉన్నందున కొరత రాకుండా ఇంకా కొంత ఎరువులు కేటాయించేందుకు కృషి చేయాలని మంత్రులను కోరారు. ఉపాధిహామీ పనిదినాలు పెంచడానికి కృషి చేస్తున్నామని కలెక్టర్ చెప్పారు. ఉపాధిహామీలో రైతుల పంట పొలాల్లోని డొంక రోడ్ల నిర్మాణాన్ని ఉపాధి హామీలో చేపట్టాలని, పైలెట్‌ప్రాజెక్టుగా కావలి నియోజకవర్గాన్ని పరిశీలించాలని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి కోరగా, మట్టిపనులకు ఉపాధిహామీ నుంచి డొంక రోడ్లు ఏర్పాటు చేయడానికి పరిశీలిస్తామని కలెక్టర్ చెప్పారు. ప్రస్తుతం వ్యవసాయ పనులు జరుగుతున్నందున, ఫిబ్రవరి, మార్చిలో రోజుకు లక్ష పనిదినాలు లక్ష్యంగా 45లక్షల పనిదినాలు పూర్తి చేస్తామని చెప్పారు.

అటవీశాఖ భూముల గురించి వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ మాట్లాడుతూ.. భూమి ఒకరి అనుభవంలో వుంటే పాసుపుస్తకాల్లో మరొకరి పేర్లు ఉన్నాయని, ఇలాంటి సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, ఫారెస్ట్ హక్కుల చట్టం నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ చెప్పారు.

సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. ఉపాధి హామీలో గతంలో జరిగిన పనులు సక్రమంగా జరిగాయో లేదో విచారించి బిల్లులు మంజూరు చేయాలని డ్వామా పీడీకి సూచించారు. తిరుమలమ్మపాలెం, నక్కలవాగుపై కాజ్‌వేలు నిర్మించాలని, జిల్లాలో లోలెవల్ కాజ్‌వేలపై ప్రత్యేక దృష్టి పెట్టి పనులు చేపట్టాలన్నారు. పేదల భూములు ఆక్రమించిన వారికి తగిన గుణపాఠం చెప్పాలని, భూ ఆక్రమణలపై వివరాలతో సహా అధికారులకు ఫిర్యాదు చేశామని, వాటిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. రాళ్లపాడు ప్రాజెక్టు సమీక్షలో ముందుగానే గేట్లు ఎందుకు పరిశీలించుకోలేదని కిందిస్థాయిలో ఇరిగేషన్ సిబ్బంది ఏం చేస్తున్నారని గత ఐదేళ్లలో ఇరిగేషన్‌శాఖ నిర్లక్ష్యంగా పనిచేయడం వలనే ఈ సమస్యలు వచ్చాయన్నారు.

కావలి ఎమ్మెల్యే దగుమాటి కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. రెవెన్యూ సదస్సుల గురించి గ్రామాల్లో టాంటాం ద్వారా ప్రచారం చేయాలని, నోషనల్ ఖాతాల పరిధిని ఆర్డీవో స్థాయికి తీసుకురావాలని కోరారు. సిజెఎఫ్ఎస్ భూములను రద్దు చేసి ప్రభుత్వ భూమిగా మార్చడం వలన రైతులు ప్రభుత్వం నుంచి వచ్చే రాయితీలు పొందలేకపోతున్నారని చెప్పారు. ఈ సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు. గతంలో టెండర్లు పిలిచిన రోడ్డు పనులకు కాంట్రాక్టర్లకు నోటీసులు ఇచ్చి పనులు చేపట్టేలా చూడాలని ఆర్అండ్‌బి ఎస్ఈని కోరారు. రోడ్లపై వున్న ముళ్ల చెట్లను జంగిల్ క్లియరెన్స్ చేయించాలని, వనసంరక్షణ సమితులను బలోపేతం చేయాలని కోరారు. నరేగా నిధులను నియోజకవర్గాల వారీగా కేటాయించాలని కోరారు.

ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ.. రాళ్లపాడు ప్రాజెక్టు గేట్ల మరమ్మతుల వలన రైతులు తమ పొలాలకు నీరు అందక నష్టపోయారని, కేవలం లక్ష రూపాయలు ఖర్చు చేస్తే ఇలాంటి పరిస్థితి వచ్చేది కాదన్నారు. గండిపాలెం రిజర్వాయర్‌ను కూడా ముందుగా పరిశీలించి మరమ్మతులు చేపట్టాలని కోరారు.

జాయింట్ కలెక్టర్ కార్తీక్ మాట్లాడుతూ.. జిల్లాలో 731 రెవెన్యూ గ్రామాలుండగా 232 గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు పూర్తి చేశామని, వీటిలో 2951 అర్జీలు వివిధ భూసమస్యలపై అందాయని చెప్పారు. వీటిలో 120 అర్జీలను పరిష్కరించినట్లు చెప్పారు. భూ సమస్యల్లో ఆర్వోఆర్, 22ఎ తొలగింపులు, ఎఫ్లైన్ సర్వే, అసైన్‌మెంటు భూముల కోసం పలు వినతులు వచ్చాయన్నారు.

సమావేశంలో డిఆర్వో ఉదయభాస్కర్‌రావు, ఎఎస్పి శ్రీని వాసరెడ్డి, ఇరిగేషన్ ఎస్ఈ దేశ్‌నాయక్, జిల్లా వ్యవసాయాధికారి సత్యవాణి, జడ్పీ సిఇవో విద్యారమ, డ్వామా పీడీ గంగా భవాని, ఆర్అండ్‌బి ఎస్ఈ గంగాధర్, పంచాయతీరాజ్ ఎస్ఈ అశోక్‌కుమార్, డిఇవో బాలాజీరావు, జిల్లా ఉద్యానవనశాఖ అధికారి సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

# రిపబ్లిక్ డే పెరేడ్ క్యాంపుకు ఎన్ఎస్ఎస్ వాలంటీర్ ఎంపిక

**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** 2025 జనవరి 26న ఢిల్లీలో జరుగు రిపబ్లిక్ డే పెరేడ్ క్యాంపుకు విక్రమ సింహపురి విద్యాలయ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్ యల్ తేజస్వి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య విజయ భాస్కర రావు ఫుడ్ టెక్నాలజీ విభాగంలో ఎంఎస్సీ చదువుతున్న ఎల్ తేజస్వీను అభినందించారు. ఉపకులపతి మాట్లాడుతూ.. నవంబర్ 12 నుంచి 26 వరకు మహారాష్ట్రలోని జలగాంలో జరిగిన పదిరోజుల ప్రీ రిపబ్లిక్ పెరేడ్ క్యాంపులో యూనివర్సిటీ నుంచి ముగ్గురు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొంటే వారిలో ఒకరు ఎంపిక అవ్వటం ఎంతో సంతోషకరమైన విషయమని తెలిపారు. ఆంధ్ర రాష్ట్రం నుంచి పదిమంది వాలంటీర్లు ఎంపిక అయితే వారిలో ఒకరు విశ్వవిద్యాలయం నుంచి ఎంపిక అవడం ఎంతో గొప్ప విషయం అన్నారు.గడిచిన రెండేళ్లలో విశ్వవిద్యాలయం నుంచి ముగ్గురు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు రిపబ్లిక్ డే పెరేడ్ క్యాంపులో పాల్గొనటం విద్యాలయ ఎన్ఎస్ ఎస్ విభాగం చేస్తున్న కృషికి తార్కానం అన్నారు. అందుకు ఎన్ఎస్ఎస్ విభాగాన్ని ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు తెలిపారు. రిజిస్ట్రార్ డాక్టర్ కె.సునీత కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సిహెచ్ విజయ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ ఆర్ మధుమతి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఉదయ్ శంకర్ అల్లం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఎస్‌బి సాయినాథ్ ఎంపికయ్యిన తేజస్వికి అభినందనలు తెలియజేశారు. రిపబ్లిక్ డే పెరేడ్ క్యాంపు కు ఎంపిక అవ్వడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అలాగే తనకు ప్రోత్సాహం అందించి,అభినందనలు తెలియజేసినందుకు ఉపకులపతికి ధన్యవాదాలు తెలిపారు.



# ఎస్సీ వర్గీకరణపై చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఎస్సీ వర్గీకరణపై కొంతమంది మాలలు చేస్తున్న కుట్రను మాదిగలు తిప్పికొట్టాలని ఎంఎస్పీ జాతీయ నాయకులు గొల్లపల్లి శ్రీ నివాస్ మాదిగ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఏబీఎం చర్చి ఆవరణలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నియోజకవర్గ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ సాధన కొరకు 30 ఏళ్ల నుంచి అలుపెరగని పోరాటం చేసి ఈ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణమాదిగ పోరాటానికి నిదర్శనమన్నారు. అలాంటి నాయకుని నాయకత్వంలో పని చేయడం గర్వంగా ఉందన్నారు. త్వరలో జిల్లాలో జరగనున్న మంద కృష్ణమాదిగ పర్యటనకు మాదిగ పెద్దలు, విద్యార్థులు, మహిళలు, యువకులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పర్యటన విజయవంతానికి సీతారామపురం, ఉదయగిరి, వరికుంటపాడు, దుత్తలూరు మండలాలకు ఇన్చార్జీలను నియమించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బకీరు జాషువా, బెజవాడ బాలగురవయ్య, పందిటి అంబేద్కర్, డేవిడ్, మోహన్, సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు వైద్య పరీక్షలు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** రాష్ట్రీయ బాలల ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా మంగళవారం శకునాలపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్య విద్యాధికారి. కలసపాటి వెంకటసుబ్బయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంగన్వాడి, పాఠశాలలలో విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి పుట్టుకతో వచ్చేటువంటి లోపాలను గుర్తించి వ్యక్తిగత ఆరోగ్య కార్డులో నమోదు చేయడం జరుగుతుంది. అదేవిధంగా శాస్త్ర చికిత్సకు అవసరమైన వారిని గుర్తించి నెల్లూరులోని డైస్కకు రిఫర్ చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో బాల బాలికలకు రక్త పరీక్షలు, బరువు, ఎత్తు, తల చుట్టు కొలతలు బాడీ మాస్ ఇండెక్స్, కుటుంబానికి సంబంధించిన ఆరోగ్య పరిస్థితులను తెలుసుకొని కార్డులో నమోదు మరియు ఆన్లైన్ చేయడం జరుగుతుంది. ప్రతి విద్యార్థికి 'అభ' ఐడి క్రియేట్ చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు ఎం.ఎల్. హెచ్.పి కే.రాజరాజేశ్వరి ఏఎన్ఎం చంద్రకళ, ఆశా కార్యకర్తలు అనిత, సుభాషిని తదితరులు పాల్గొన్నారు.

# గుంతలు రోడ్డుకి మరమ్మత్తులు



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో అక్కడక్కడ రోడ్లకు గుంతలు పడి ఉండడం గ్రహించిన కావలి మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్ కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డితో సంప్రదించి ఈ విషయాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించి ఎమ్మెల్యే కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం కమిషనర్ పలు వార్డులలో సచివాలయంలో పనిచేసే సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. వార్డులో ఎక్కడైతే గుంతల రోడ్లు ఉన్నాయో ఎస్టిమేషన్ పంపడం జరిగింది. మంగళవారం పలు వార్డులలో గుంతలకు మరమ్మత్తులు నిర్వహించారని మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్ తెలిపారు. మిగతా వార్డులలో కూడా మరమ్మత్తులు త్వరలోనే పూర్తి చేస్తామని తెలిపారు.

# చుంచులూరులో ముగిసిన తిరునాళ్లు



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలంలోని చుంచులూరు గ్రామంలో అంకమ్మ, మల్లెంకొండేశ్వర స్వామి తిరునాళ్లు మంగళవారంతో ఘనంగా ముగిశాయి. ఈ తిరునాళ్ళలో భాగంగా గ్రామస్తులు చివరి రోజు పొంగళ్ళు కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలు భక్తి శ్రద్ధలతో పొంగళ్ళు పొంగించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. వైభవంగా నిర్వహిస్తున్న ఈ తిరునాళ్లకు చుట్టుపక్కల గ్రామాలైన పడమటి నాయుడుపల్లి, రాజుపాలెం, కొత్తపల్లి, గంగపాలెం, కదిరినాయుడుపల్లి, అనంతపురం గ్రామాల నుంచి అత్యధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ఆలయం వద్దకు విచ్చేసిన భక్తులందరికీ ఆలయ కమిటీ సామూహిక విందు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ తిరునాళ్ల మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోరేపు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# డిస్ట్రిబ్యూటరీ ఎన్నికల్లో కండ్లగుంట మధుబాబు ఏకగ్రీవం



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి నియోజకవర్గంలో ఇటీవల జరిగిన డిస్ట్రిబ్యూటరీ ఎన్నికల్లో కావలి కెనాల్ రీచ్ వన్ ఛైర్మన్ గుంట మధుబాబు నాయుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధికారులచే నియామక పత్రాన్ని అందుకున్నారు. అనంతరం ఎన్నికైన మధుబాబు మాట్లాడుతూ.. కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి సహకారంతో ఈ డిస్ట్రిబ్యూటరీ ఛైర్మన్గా ఎన్నిక కావడం జరిగిందని నా మీద నమ్మకం ఉంచి ఈ బాధ్యత నాకు అప్పచెప్పినందుకు సమర్థవంతంగా నిర్వహిస్తానని, ఎక్కడా అవినీతికి పాల్పడకుండా శాసనసభ్యులకు పార్టీకి విధేయత కలిగి పార్టీని బలోపేతం చేసేందుకు, నా వంతుగారైతులకు అండగా ఉంటానని తెలిపారు.

# మాదకద్రవ్యాలపై అవగాహన సదస్సు



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలోని క్రిస్టియన్ పేట మొదటి వీధిలో ఉన్న చర్చి ఆవరణంలో మంగళవారం సార్ట్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టి.నిర్మల్ కుమార్ హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రస్తుతం మాదక ద్రవ్యాల ప్రభావం యువత మీద ఎంతో చెడు ప్రభావాన్ని చూపిస్తుందని కాబట్టి మాదక ద్రవ్యాల ను ఉపయోగించే యువత జీవితాలను నాశనం చేసుకోవద్దని వారు తెలిపారు. మాదక ద్రవ్యాల గురించి పూర్తిగా వివరించారు. అనంతరం క్యాన్సర్ హాస్పిటల్ పిఆర్ఓ కన్యాకుమారి మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాల వలన వచ్చే ప్రమాదాన్ని వివరించారు. ఈ కార్యక్రమ అనంతరం వందమందికి దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సార్ట్స్ స్వచ్ఛంద సేవ సంస్థ సూపర్వైజర్ బెనోమి, హిజ్రాలు పాల్గొన్నారు.

## కుళ్ళిన కళేబరాలతో..

# కంపు కొడుతున్న బుచ్చి మండలం





- ప్రభుత్వం మారిన చికెన్ వేస్ట్ రవాణా ఆగడం లేదంటూ రైతులు గగ్గోలు
- కుళ్ళిన కంపు వల్ల పొలంలో పని చేయడానికి కూలీలు రావడం లేదు

**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** ప్రజలు ఎంతో ఇష్టంగా తినే చేపలకు మేతగా చికెన్ వేస్టేజ్, మరియు పట్టు పురుగులను చేపలకు మేతగా వేస్తూ ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న అక్రమార్కులపై వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి చికెన్ వేస్ట్ అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించిన వారి ఆగడాలు మాత్రం ఆగడం లేదు అందులో భాగంగా మంగళవారం బుచ్చిరెడ్డిపాలెం మండలం కాగులపాడు నెల్లూరు చంద్రారెడ్డి హై స్కూల్ వెనుక ఉన్న చేపల గుంటలలో చికెన్ వేస్ట్ వేస్తుండగా స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో అక్కడికి చేరుకున్న పోలీసులు చికెన్ వేస్ట్ తరలిస్తున్న ఐషర్ వాహనాన్ని మరో టాటా 207 వాహనాన్ని స్వాధీనం చేసుకుని స్టేషన్కు తరలించారు. ఇంతకాలం జరిగిందేదో జరిగింది.. ఇకనుండి చికెన్ వేస్ట్‌ను చేపలగుంటలకు వేయవద్దు అంటూ వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి చేపలగుంటల యజమానులకు చెప్పిన వారి తీరు మాత్రం మారడం లేదు అయితే చికెన్ వేస్ట్ రవాణా దారులు మాత్రం మీరు పట్టుకుంటే ఏమవుద్ది మహా అయితే కోర్టుకు పెడతారు 5000, 7000 ఫైన్ వేస్తారు మళ్ళీ వస్తాం మళ్ళీ తోలుతాం ఏమవుద్ది అంటూ బహిర్గతంగా మాట్లాడటం విశేషం. చేపల గుంటల పక్కన వరి పండించే రైతులు నాన్న ఇబ్బందులు పడుతున్నామని వారు తెలిపారు. ఈ దుర్వాసనకు పొలాలలో పని చేసేందుకు కూలీలు కూడా రావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో నామ బాధలు పడ్డం ఇప్పుడు ప్రభుత్వం మారిన వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి చికెన్ వేస్ట్ రవాణా దారులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించిన ఫలితం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# పాలిచర్ల, కురిచెర్లపాడులో పొలం పిలుస్తోంది




**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** పాలిచెర్ల పాడు, కురిచెర్ల పాడు గ్రామాలలో వ్యవసాయ శాఖ ద్వారా పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరి సాగులో మెలకువలు, ఆధునిక వ్యవసాయ సాగు పద్ధతులు తెలియజేశారు. అలానే అధికంగా నత్రజని ఎరువుల వాడకం వలన చీడ పీడల బెడద ఎక్కువగా వుంటుంది కావున నత్రజని ఎరువుల వినియోగం తగ్గించమని కోరారు. రబీ కాలానికి అనువైన వరి వంగడాలు సన్న రకాలు బీపీటీ-5204, ఆర్ఎన్ఆర్-15048, కేఎన్ఎం-1638, కేఎన్ఎం-733లను సాగు చేయవచ్చు అని తెలపడమైనది. అలానే వరి పంటను ఆశించు పురుగులు, తెగుళ్ళు,వాటి నివారణ పద్ధతులను తెలియజేశారు. రైతులకు పంట బీమా గురించి వివరించి అందరు రైతులు ప్రధాన మంత్రి పంట బీమా యోజన కింద పంట బీమా చేసుకోమని తెలిపారు. వరి పంటకు ఒక ఎకరాకు బీమా కిస్తు రూ.168/-లుగా నిర్ణయించారు. పంట నష్టం అయినచో రూ.42,000/-లు నష్ట పరిహారం చెల్లించబడుతుంది. కాబట్టి మండలం లోని రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని బీమా ప్రీమియం కట్టడానికి కామన్ సర్వీస్ సెంటర్‌లను ఉపగించుకోవాలని కోరారు. అలానే ఉద్యాన అధికారిణి మాట్లాడుతూ.. నిమ్మలో గజ్జి తెగులు నివారణ, నిమ్మ తోటల యాజమాన్య పద్ధతులను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటాచలం మండల వ్యవసాయ అధికారి డి.హరి కరుణాకర్ రెడ్డి, మండల ఉద్యాన అధికారిణి ప్రేమలత, గ్రామ వ్యవసాయ సహాయకులు జాహ్నవి, గ్రామ రైతులు పాపన్న, వెంకట కృష్ణయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# సుస్థిర అభివృద్ధే పై శిక్షణ




**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** గ్రామ పంచాయతీల సుస్థిర అభివృద్దే లక్ష్యంగా సచివాలయ ఉద్యోగులు, పంచాయతీ కార్యదర్శులు, స్థానిక ప్రజాప్రతినిధులు పని చేయాలని ఎంపీడీవో అప్పాజీ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక స్త్రీశక్తి భవనంలో పంచాయతీల సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనపై శిక్షణ కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సుస్థిర లక్ష్యాలు వివరించి సాధనకు అవలంభించాల్సిన విధివిధానాలు వివరించారు. గ్రామాలు ఆర్థికంగా అభివృద్ధి, బలోపేతం చేసేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్ర మంలో మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు మట్ల శాంతి, ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాసరాజు, ఈవోపీఆర్డీ కరీముల్లా, ఏపీఎం ఖాజారంతుల్లా, ఐసీడీఎస్ సూపర్వైజర్ షాను, సర్పంచులు, పలు శాఖల ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## హొటల్ యజమానులకు అవగాహన




**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ కార్యాలయంలో ఫుడ్ సేఫ్టీ అధికారులు హొటల్ యజమానులకు అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజా మురళి పాల్గొన్నారు. హొటల్ యజమానులతో వారు మాట్లాడుతూ.. హొటల్‌కి వచ్చే కస్టమర్లకు నాణ్యత కలిగిన ఆహారాన్ని అందించాలని సూచించారు. కుళ్లిపోయిన ఆహారాన్ని సరఫరా చేస్తే హొటల్‌లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంతేకాక కల్తీ ఆహారం పెడితే ఎటువంటి చర్యలు తీసుకోవాల్సి వస్తుందో వాటిపై కూడా వ్యాపారస్తులకు అవగాహన కల్పించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ నీరజ, ఫుడ్ కంట్రోలర్ వెంకటేశ్వరరావు, వ్యాపారస్తులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** గ్రామాల్లో నెలకొన్న భూ సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుంద తహసీల్దారు సుభద్ర పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని కుర్రపల్లి గ్రామాల రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఆయా సదస్సుల్లో వివిధ సమస్యలపై రైతులు అర్జీలు సమర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. రైతులు అందజేసిన ఆర్జీలకు త్వరలో పరిష్కారమార్గం చూపుతామన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో అనూష సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మారక మారకద్రవ్యాలపై అవగాహన సదస్సు



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి క్రిస్టియన్ పేట మొదటి వీధిలో ఉన్న చర్చి ఆవరణంలో మంగళవారం సార్ట్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాలపై అవగాహన అక సదస్సును నిర్వహించారు. ముఖ్య అతిథిగా టి.నిర్మల్ కుమార్ హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రస్తుతం మాదక ద్రవ్యాల ప్రభావం యువత మీద ఎంతో చెడు ప్రభావాన్ని చూపిస్తుందని కాబట్టి మాదక ద్రవ్యాలను ఉపయోగించి యువత జీవితాలను నాశనం చేసుకోవద్దని వారు తెలిపారు. మారకద్రవ్యాల గురించి పూర్తిగా వివరించారు. అనంతరం క్యాన్సర్ హాస్పిటల్ పిఆర్ఓ కన్యాకుమారి మాట్లాడుతూ.. మారకద్రవ్యాల వలన వచ్చే ప్రమాదాన్ని వివరించి తెలిపారు. ఈ కార్యక్రమ అనంతరం సుమారు నూరు మందికి వారికి దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సార్ట్స్ స్వచ్ఛంద సేవ సంస్థ సూపర్వైజర్ బెనోమి, హిజ్రాలు పాల్గొన్నారు.

## అర్హులైన నిరుద్యోగులు దరఖాస్తులు చేసుకోండి

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** కమీషనర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫామిలీ వెల్ఫేర్, విజయవాడ వారి ఆదేశాల మేరకు నెల్లూరు జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో ఎన్‌హెచ్ఎం నందు ఖాళీగా ఉన్న ల్యాబ్ టెక్నీషియన్ అండ్ ఫార్మసిస్ట్ పోస్టులు కాంట్రాక్ట్ విధానంలో ఉద్యోగ నియామకాలు జరుపుటకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల ప్రొవిజనల్ మెరిట్ జాబితాను జిల్లా కలెక్టరు వారి ఆదేశాల మేరకు 18వ తేదీన spsnellore.ap.gov.in/notice/recruitment వెబ్‌సైట్ నందు పొందు పరిచినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం.పెంచలయ్య మంగళవారం ఒక ప్రకటన తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు మెరిట్ జాబితా నందు ఏమైనా అభ్యంతరాలు వున్నచో తమ అభ్యర్థనలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి వారి కార్యాలయం నందు 18వ తేది నుంచి 19వ తేదీ లోపల కార్యాలయ పనిదినాలలో ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటల లోపల పరిశీలన కొరకు సమర్పించవలెను.

# ప్రజా ప్రతినిధులతో సమన్వయంతో పని చేయాలి




**చేజర్ల, మేజర్‌న్యూస్ :** ప్రజా ప్రతినిధులతో భాగస్వామ్యమై సమన్వయంతో పనిచేసి గ్రామ పంచాయతీల అభివృద్ధికి దోహదపడాలని ఏపీఎస్ఐఆర్డీ పీఆర్ రాష్ట్ర పరిశీలకులు ఏ.రమేష్ తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై ఎంపీడీఓ ఎన్.విజయలలిత వారి ఆధ్వర్యంలో ప్రజా పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో మంగళవారం ప్రజా ప్రతినిధులకు, సచివాలయ సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏపీఎస్ఐఆర్డీ పీఆర్ రాష్ట్ర పరిశీలకులు ఏ.రమేష్ గారు అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజల యొక్క జీవన ప్రమాణాలతో పాటు వారి యొక్క ఆర్థిక పరిస్థితిపై అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు గ్రామాల్లో ప్రజల్లో ప్రజలతో భాగస్వామ్యంతో పనిచేసి గ్రామ పంచాయతీల అభివృద్ధికి దోహదపడాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు డీఎల్‌పీఓ, డి.నారాయణ, జిల్లా ట్రైనింగ్ మేనేజర్ ఎ.వై.శివ, ఎంపీడీవో, విస్తారనాధికారి, ఏఈ (ఆర్‌డబ్ల్యుఎస్), ఏపీఎం, వైద్యాధికారి, ఐసీడీఎస్ సూపర్వైజర్ తదితరులు పాల్గొన్నారు.

## ఫోక్సు చట్టంపై విద్యార్థులకు అవగాహన



**చేజర్ల, మేజర్‌న్యూస్ :** విద్యార్థులందరూ ఫోక్స చట్టంపై అవగాహన కలిగి ఉండాలని సంఘం సర్కిల్ ఇన్స్‌ఫెక్టర్ వేమారెడ్డి సూచించారు. మంగళ వారం మండల కేంద్రమైన చేజర్ల ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు ఫోక్స చట్టం అమలు తీరుపై అవగాహన కల్పించారు. విద్యార్థినులు గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌లపై ఎప్పటికప్పుడు ఖండిస్తూ ఉపాధ్యాయులు గాని తల్లిదండ్రులు గాని విషయాలను తెలియజేయాలని సూచించారు. ఇలాంటి సంఘటనలు పట్ల పోలీస్ శాఖ కఠినంగా వ్యవహరించి చట్టాన్ని అమలుపరిచి కఠినంగా శిక్షిస్తుందని తెలిపారు. అవగాహనలో ఎస్సై తిరుమల రావు, ఐడి పార్టీ కిషోర్ హెచ్‌ఎం హైమావతి ఉన్నారు.

# రైతుల ప్రమేయం లేకుండానే సర్వే చేసేస్తారా?



### రెవిన్యూ సదస్సులో పంటపాలెం రైతులు ఆగ్రహం

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** గత ప్రభుత్వంలో సాగరమాల ప్రాజెక్టు నేషనల్ హైవే రోడ్డు నిర్మాణానికి అధికారులు రైతుల ప్రమేయం లేకుండానే సర్వే చేశారని ఎంత అన్యాయం అంటూ పంటపాలెం గ్రామ రైతులు గత ప్రభుత్వంలో పనిచేసిన అధికారులు తీరుపై తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు జరిగింది. స్థానిక సర్పంచ్ ఆలపాక శ్రీనివాసులు, అధికార పార్టీ నాయకులు రామ్మోహన్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, గ్రామస్తులు రైతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతుల నుంచి వచ్చిన అర్జీలను సర్వే డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాసులు తీసుకున్నారు. వచ్చిన అర్జీలను అధికారులు ఆన్‌లైన్ చేశారు. అనేక రకాల సమస్యలపై 13 అర్జీలు వచ్చినట్లు రెవెన్యూ శాఖ అధికారులు తెలియజేశారు. సాగరమాల ప్రాజెక్టు రోడ్డు నిర్మాణంలో భూములు తీసుకునే అంశం పైన సమగ్రమైన స్పష్టత లేకుండా పోయిందని దీంతో రైతులు అధికారులు చుట్టూ తిరుగుతున్నారని అయినా కూడా పరిష్కారం కాలేదు అన్నారు. గత ప్రభుత్వం నిర్వాకం వల్లే రైతులు ఇబ్బందులు పడ్డారని అధికార పార్టీ నాయకులు విమర్శించారు. రైతులకు చెప్పకుండా భూములు తీసుకుని నానా ఇబ్బందులు చేశారని ఆరోపించారు. అదేవిధంగా మిగులు భూములు పేదలకు పంచాలని సర్పంచ్ అధికారులకు తెలియజేశారు. సగటు మండల ప్రాజెక్ట్ తో రైతులకు మధ్య సమన్వయం కుదిరే విధంగా సమావేశం ఏర్పాటు చేస్తే రైతుల సమస్యలు పరిష్కారం అవుతాయని రైతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలు దృష్ట్యా రైతులు అప్రమత్తంగా ఉండాలి




**విడవలూరు, మేజర్‌న్యూస్ :** నేడు, రేపు కురిసే భారీ వర్షాలు కారణంగా రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయ శాఖ అధికారి వెంకట కృష్ణయ్య కోరారు. మండలంలోని చౌకచర్ల, దండిగుంట గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాలు కారణంగా రెండు రోజులు పాటు మండలంలో ఏ రైతు కూడా వరినాట్లు వేయకూడదని సూచించారు. అలాగే ఎరువులు, మందులు పిచికారీ కూడా వర్షాలు తగ్గిన తర్వాత చేసుకోవడం మంచిదని సూచించారు. కార్యక్రమంలో స్థానికులు శ్రీధర్, మస్తానయ్య, వ్యవసాయ విస్తరణ అధికారులు, పాల్గొన్నారు.

## కరటంపాడులో రెవిన్యూ సదస్సు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** కరటంపాడు గ్రామ సర్పంచ్ పూనుగుంట రేవతి ఆధ్వర్యంలో ఆత్మకూరు డిప్యూటీ తహసీల్దార్ మంగళవారం గ్రామ రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి దావా పెంచలరావు, గ్రామ మాజీ ఎంపీటీసీ మెంబర్ గార్లపాటి వేణుగోపాల్ నాయుడు, గ్రామ బిజెపి నాయకుడు ఉప్పులూరి నరసింహనాయుడు, సోమశిల ఉత్తర కాలవ వైస్ చైర్మన్ పూనుగుంట ధనుంజయ, కరటంపాడు విఆర్ఓ చిన్నమ్మ, ఇంకా గ్రామ ప్రజలు గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఎస్ఈఐఎల్ ఎనర్జీకి ప్రతిష్టాత్మక ఫోరమ్

# 'బెస్ట్ సోషల్ వెల్ఫేర్ ఇనిషియేటివ్' అవార్డు




**తోటపల్లి గూడూరు, మేజర్‌న్యూస్ :** భారతదేశంలోని అతిపెద్ద స్వతంత్ర విద్యుత్ ఉత్పత్తిదారులలో ఐపీపీ ఒకటైన ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ ప్రతిష్టాత్మక ఫోరమ్ 'బెస్ట్ సోషల్ వెల్ఫేర్ ఇనిషియేటివ్ ఆఫ్ ది ఇయర్ సియస్ఆర్ అవార్డును అందుకున్నట్లు మంగళ వారం ప్రకటించింది. ఈ గుర్తింపు కంపెనీ యొక్క వినూత్న ఆరోగ్య కార్యక్రమాలను గౌర విస్తుంది. ఇది గ్రామీణ వర్గాలలో వేలాది మంది జీవితాలను సానుకూలంగా ప్రభావితం చేసింది. బెంగళూరులో జరిగిన 12వ ఎడిషన్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ సమ్మిట్, అవార్డ్స 2024లో ఈ అవార్డును కంపెనీకి అందించారు. కంపెనీ తరపునసియస్ఆర్ హెడ్ అల్బర్ట్ డేవిడ్ పీటర్ ఈ అవార్డును స్వీకరించారు. కంపెనీ సీఈఓ రాఘవ్ త్రివేది అవార్డు గెలుచుకున్నందుకు సీఎస్ఆర్ బృందాన్ని అభినందించారు. మా కమ్యూనిటీలకు అత్యంత ముఖ్యమైన అవసరాలను తీర్చే సమగ్ర కార్యక్రమాల ద్వారా సాధికారత కల్పించడానికి మేము కట్టుబడి ఉన్నాము. మా ఆరోగ్య కార్యక్రమాలు. గ్రామీణ ప్రాంతంలో ఆరోగ్య సేవలకు దూరముగా ఉన్న వర్గాలకు వారి జీవితాల్లో స్పష్టమైన మార్పును తీసుకురావడానికి రూపొందించబడ్డాయి. మా ప్రయత్నాలకు ఈ గుర్తింపు లభించినందుకు మేము సంతోషిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. షెల్ ఎనర్జీ యొక్క ఆరోగ్య కార్యక్రమాలు ముత్తుకూరు, టీపీ గూడూరు మండలాల్లోని 8 గ్రామ పంచాయతీలు, వాటి అనుబంధ గ్రామాలకు చెందిన 5,000 కుటుంబాలపై సానుకూల ప్రభావాన్ని చూపాయి. సంస్థ యొక్క సమగ్ర ఆరోగ్య కేంద్రాలు ముత్తుకూరు మండలంలోని ఎంవీ పాలెం, టీపీ గూడూరు మండలంలోని సాలిపేటలో రెండు ఆరోగ్య, సంరక్షణ కేంద్రాల ఏర్పాటు మొబైల్ మెడికల్ యూనిట్ ద్వారా ఇంటి వద్దనే ఉచిత మెడికల్ చెకప్, మెడిసిన్ పంపిణీ వినికిడి పరికరాల పంపిణీ ఆడియోమెట్రీ పరికరాలు ఉచిత కంటి పరీక్షలు, కళ్లద్దాల పంపిణీ ప్రభుత్వ ప్రజారోగ్య కేంద్రాలకు వైద్య పరికరాలను అందించడం జరుగుతుందన్నారు.

## సాగునీటి సంఘాలతో సమావేశం నేడే



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలో నూతనంగా ఎన్నికైన సాగునీటి సంఘాల ప్రెసిడెంట్లు, వైస్ ప్రెసిడెంట్లుతో బుధవారం ఉదయం 10:30లకు నెల్లూరు క్యాంపు కార్యాలయం 'ఆనం వివేక సమావేశ మందిరంలో' మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సమావేశమవుతారు. సదరు సమావేశానికి నియోజకవర్గ పరిధిలోని అన్ని సాగునీటి సంఘాల బాధ్యులు తప్పక హాజరు కావలసినదిగా కోరారు. ఇరిగేషన్, సోమశిల ప్రాజెక్టు ఇంజినీరింగ్ అధికారులు విధిగా హాజరు కావాలని కోరారు.

# కోరీడ్ సమస్త ఆధ్వర్యంలో ఫ్రీ క్రిస్మస్ వేడుకలు



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో స్థానిక వెంగళరావు నగర్ బాపూజీ కాలనీలో కొరిడ్ సంస్థ ఆధ్వర్యంలో పేద ప్రజలకు కావలి పట్టణం తోపాటు చుట్టుపక్కల గ్రామాలలో కూడా ఈ సంస్థ తరఫున పేదవారికి ఉచితంగా కుట్టు శిక్షణ, వైద్య సేవలు, విద్య, కొన్ని సంవత్సరాలుగా నిర్వాహకులు జైపాల్ నిర్వహిస్తున్నారు. ప్రతి సంవత్సరం క్రిస్మస్ దినాల్లో ఫ్రీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు. చుట్టుపక్కల గ్రామాల్లో ఉన్న వితంతువులు సుమారు 150 మందికి చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొరిడ్ సమస్త అసోసియేషన్ డైరెక్టర్ రావెల అనురాగ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి పేద వానికి కొరిట్ సంస్థ తరఫున ఏదో ఒక విధంగా సహాయ సహకారాలు అందించాలనే లక్ష్యంతో ఈ సమస్తను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ప్రతి పేదవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి రెవరెండ్ ఆనంద్ అనంతపురం నుండి క్రిస్మస్ సందేశాన్ని అందించారు. అనంతరం క్యాండిల్స్ సర్వీస్ క్రిస్మస్ కేకు కట్ చేసి అక్కడ ఉన్న వారందరికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి కోరీడ్ సమస్త సూపర్వైజర్ దంతం సునీల్ రాజ్, కోరీడ్ సిబ్బంది పాల్గొన్నారు.

# సోమశిల ప్రాజెక్టు దక్షిణ కాలువ చైర్మన్‌గా వేలూరు కేశవ చౌదరి



- క్రమశిక్షణ అంకితభావం విధేయతలకు పెద్దపీట
- ఆదేశించిన పార్టీ అధిష్టానం

**చేజర్ల, మేజర్‌న్యూస్ :** ఇటీవల 14తేదీ జరిగిన సాగునీటి సంఘం అన్నికలు జరిగాయి. అందులో సోమశిల ప్రాజెక్ట్ దక్షిణ కాలువ 4ఎల్ నుండి 9ఎల్‌కి అధ్యక్షుడుగా తెలుగుదేశం పార్టీ నాయకులు వేలూరు కేశవ చౌదరి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రమైన చేజర్ల సంఘ మిత్ర కార్యాలయంలో నిర్వహించిన కమిటీ ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్ నియామక సమావేశంలో నాగుల వెల్లటూరు గ్రామానికి చెందిన వేలూరు కేశవ చౌదరిని పార్టీ అధిష్టానం ఆదేశాలు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సహకారంతో ఎన్నికల అధికారులు కమిటీ ప్రెసిడెంట్‌గా నియామకం చేశారు. రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిదంగా ఆత్మకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కిమ్స్ ఆసుపత్రి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తాళ్లూరు గిరి నాయుడుకి కృతజ్ఞతలు తెలియజేశారు. వేలూరు కేశవ చౌదరికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# గండిపాలెంలో పొలం పిలుస్తుంది



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని గండిపాలెం, గుడినారవ గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని ఏవో ఆంజనేయ నాయక్ ప్రారంభించారు. వరి పొలాలను పరిశీలించారు .ఇందులో భాగంగా వరిలో వచ్చిన ఉల్లి తెగులు గుర్తించి తెగులు నివారణకు రైతులకు అవగాహన కల్పించారు. వరి పొలాల్లో వివిధ యాజమాన్య పద్ధతిలను పాటించాలని, వరి పొలాలను సందర్శించి పరిశీలించగా వాటికి తగిన సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. అంతేకాకుండా ఉదయగిరి మండలంలో అన్ని గ్రామాలలో వరి, మినుము పంటలు వేసినటువంటి రైతులు గ్రామ స్థాయి రైతు సేవ కేంద్రం సిబ్బంది వద్దకు వెళ్లి ఏరియా సోన్ సర్టిఫికెట్ తీసుకొని ప్రధానమంత్రి పసల్ బీమా యోజన ద్వారా ఇన్సూరెన్స్ చేపించుకోవాలని తెలియజేశారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కొరకు మీసేవ సిఎస్‌సి సెంటర్ నందు లేదా రైతు సేవ కేంద్రాలు లేదా రైతులు సెల్ఫ్ ఎన్రోల్మెంట్ ద్వారా అప్లై చేసుకోవాలని తెలియజేశారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన నందు వరికి 420 రూపాయలు ఈనెల 31వ తేదీ చివరి రోజు, మినుము పంటకు 95 రూపాయలు ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

# వేరుశనగ పొలాల్లో లింగాకర్షకబుట్టలు, సోలార్ లైవ్ ట్రాప్‌లు ఏర్పాటు



## ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ శివన్నారాయణ

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** వేరుశనగ పంట పొలాల్లో మంగళవారం వ్యవసాయ శాఖ అధికారులు లింగాకర్షక బుట్టలు, సోలార్ లైవ్ ట్రాప్‌లు ఏర్పాటు చేశారు. పంటపాలెం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని చేశారు. దీనిలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టారు. ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ శివన్నారాయణ, ఇందుకూరుపేట ఏడిఏ తోపాటు స్థానిక వ్యవసాయ శాఖ ఏఓ జోత్స్న రాణి సంయుక్తంగా పొలాలు పరిశీలించారు. పంటలో పురుగులను గుర్తించే విధంగా రసాయనిక పురుగుమందుల వాడకం అధిక శాతం తగ్గిస్తూ లింగాకర్షక బుట్టలు, పసుపు, నీలం రంగు జిగురు అట్టలు, సోలార్ లైట్ ట్రాప్ లను అమర్చినారు. లింగాకర్షక బుట్టలను ఉపయోగించడంవలన మగ పురుగులు ఆకర్షణకు గురి అవుతాయని దీంతో పురుగులను నివారించుకోవడం సులభతరం అవుతుందని ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముడా చైర్మన్ ప్రమాణస్వీకారంలో ఎమ్మెల్యే కావ్య



**కావలి, మేజర్‌న్యూస్ :** నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్‌గా మంగళవారం ప్రమాణ స్వీకారం చేయనున్న కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ప్రమాణ స్వీకారానికి కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి హాజరయ్యారు. అనంతరం చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డిని శాలువాతో సత్కరించి, పూల బొకేతో అభినందించారు. అనంతరం శాసన సభ్యులు కావ్య మాట్లాడుతూ.. జిల్లా అభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలని, ఎన్నో అక్రమ లేఔట్‌లపై విచారణ జరిపించి వాటిపై చట్టపరంగా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## సోమశిల ఉత్తరకాలువ వైస్‌గా ధనుంజయ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** సోమశిల ప్రాజెక్ట్ ఉత్తరకాలువ డిస్ట్రిబ్యూటరీ కమిటీ వైస్ చైర్మన్‌గా ఆత్మకూరు మండలం కరటంపాడుకు చెందిన పూనుగుంట ధనుంజయను తెలుగుదేశం పార్టీ నిర్ణయించింది. ధనుంజయ ఇటీవల జరిగిన కరటంపాడు సాగునీటి సంఘ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాగా ఉత్తరకాలువ చైర్మన్‌గా మెటుకూరు కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్‌గా పూనుగుంట ధనుంజయ లను నిర్ణయిస్తూ జిల్లా టీడీపీ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ ప్రకటించారు. ధనుంజయను రాష్ట్ర టీడీపీ కార్యదర్శి దావా పెంచల రావు, మాజీ ఉప మండలాధ్యక్షుడు గార్లపాటి వేణుగోపాల్ నాయుడు తదితరులు అభినందించారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు విద్యార్థిని ఎంపిక




**కావలి, మేజర్‌న్యూస్ :** ఉమ్మడి నెల్లూరు జిల్లా కబడ్డీ అసోసియేషన్ వారు డిసెంబర్ 15వ తేదీన కావలిలో విట్స్ కాలేజీ పక్కన మినీ స్టేడియంలో పోటీలు నిర్వహించారు. వారు నిర్వహించిన పోటీలలో శ్రీ మేధా జూని యర్ కళాశాల విద్యార్థిని రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనేందుకు జిల్లా జట్టుకు ఆవుల ముఖేశ్వరి ఎంపిక కావడం జరిగింది. అనంతరం శ్రీ మేధా కళాశాల కరస్పాండెంట్ జానకిరామ్ డైరెక్టర్స్, ప్రిన్సిపాల్ ఎన్ లోకేష్ పిడిజిబి మణి, అధ్యాపక బృందం ఆ విద్యార్థిని ఘనంగా అభినందించారు. అలాగే పాఠశాలలో విద్యతోపాటు క్రీడల్లో కూడా ఉన్నత స్థానాన్ని శ్రీ మేధా కాలేజీ కైవసం చేసుకుంటుందని వారు తెలిపారు.

## కూలీల సంఖ్యను పెంచాలి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉపాధి హామీ పనులకు వచ్చే రోజువారి కూలీల సంఖ్యను పెంచాలని ఏపీవో శ్రీనివాసరావు పేర్కొన్నారు. మంగళవారం ఆయన పట్టణ సమీపంలో జరుగుతున్న పూడికతీత పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మస్టర్లలో హాజరును తనిఖీ చేసి సిబ్బందికి తగు సూచనలు, సలహాలు అందజేశారు. క్షేత్ర సహాయకులు కూలీలకు కొలతలు కేటాయించి పనులు చేయించాలన్నారు. కూలీలు సమయపాలన పాటించి గిట్టుబాటు కూలి నగదు పొందాలన్నారు.



## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి



**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** మండలంలోని కోట పోలూరు , పంచాయితీలో సర్పంచ్ కమతం అరుణకుమారి, ఆధ్వర్యంలో మంగళవారం రెవిన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ రెవెన్యూ సదస్సుకు డివిజనల్ ఇన్స్పెక్టర్ ల్యాండ్ సర్వేయర్ శ్రీరాములు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజగోపాల్, పాల్గొన్నారు. పంచాయితీలో భూ సమస్యలు పరస్కారం కోసం రెవిన్యూ సదస్సులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మీ పంచాయితీలో ఏమైన సమస్యలు ఉంటే అర్జీ రూపంలో ఇవ్వాలని ప్రజలను కోరారు. అనంతరం మా గ్రామంలో ప్రధాన సమస్యలు వీధులు. స్మశానవాటికలు, ఆక్రమణలు, తొలిగించాలని అర్జీలను రెవిన్యూ అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి సర్వేయర్ శరత్, వీఆర్వో శ్రీకాంత్, ఎండోమెంట్ అధికారి వంశీ, జనసేనా పార్టీ మండల నాయకుడు వల్లూరు రాజా, హెల్త్ అసిస్టెంట్ చెంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## సుస్థిరాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** పంచాయతీల్లో సుస్థిరత అభివృద్ధిని సాధించడమే ప్రభుత్వ లక్ష్యమని వెదురుకుప్పం ఎంపీడీవో అమర్నాథ్ అన్నారు. మంగళవారం వెదురుకుప్పం ఎంపీడీవో కార్యాలయంలో సుస్థిరతపై రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మండల విస్తరణ అధికారి ఎల్ పురుషోత్తం, మండలంలోని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు,, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## చెరువుల అభివృద్ధికి అన్ని విధాలు అభివృద్ధి




**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలో ఉన్న చెరువుల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ డాక్టర్ థామస్ అన్నారు. కార్వేటి నగరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పాలసముద్రం మండలం, కార్వేటి నగరం మండలం సంబంధించి సాగునీటి సంఘాల అధ్యక్షులు ఉపాధ్యక్షులని నూతనంగా ఎంపికైన వారిని ఘనంగా ఎమ్మెల్యే సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలాల్లో చెరువులు అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల కృషి చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చంగ్రాలా యాదవ్, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## కంచర కండ్రిగలో రెవెన్యూ సదస్సు



**కెవిబిపురం, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రామాల వారి రెవెన్యూ సదస్సు కార్యక్రమం కేవీ బి పురం మండలంలోని కంచర చంగన్న కండ్రిగ గ్రామంలో మండల రెవెన్యూ అధికారి పి మునిరత్నం అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాయపేట పంచాయతీ సర్పంచ్ పన్నూరు బాలాజీ, జనసేన పార్టీ కే వి బి పురం మండల అధ్యక్షులు వి.థామస్ మండల జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కొమ్మ సతీష్ వీఆర్వోలు పంచాయతీ కార్యదర్శులు స్థానిక ప్రజలు భారీ ఎత్తున పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాకు పాతపాలెం పంచాయతీ కేంద్రము మూడు పంచాయతీలు దాటుకొని ఉంది దగ్గర్లో ఉన్న రాయపూడి పంచాయితీకి గాని ,కెవి బి పురం పంచాయితీకి గాని, వగతుర్ గాని చేర్చాలని పలువురు కోరారు. రెవెన్యూ భూములు పట్టాలు మార్పులు చేర్పులపై కొన్ని వినతి పత్రాలు అందజేశారు.

## కొత్తపాలెం గ్రామంలో రెవెన్యూ సరస్సు




**కోట, మేజర్‌న్యూస్ :**కోట మండలం కొత్తపాలెం గ్రామంలో తాసిల్దార్ ఆధ్వర్యంలో రెవెన్యూ సరస్సులు కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకుడు నెల్లూరు మోహన్ రెడ్డి , షేక్ జలీల్ అహ్మద్ , డిప్యూటీ తాసిల్దార్ పఠాన్ అజ్మతుల్లా ఖాన్, ఆర్ఐ మధులత, మండల సర్వేయర్ గోపి , వీఆర్వో కెవి రమణయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కోట తాసిల్దార్ మాట్లాడుతూ కొత్తపాలెం గ్రామంలో ఉన్నటువంటి భూములకు ఆన్లైన్లో ఏమైనా ఇబ్బందులు ఉంటే ఈ కార్యక్రమం ద్వారా పరిష్కరించుకోవచ్చు అని గ్రామస్తులకు తెలిపారు భూములకు సంబంధించి పాస్బుక్కులు ఎవరికైనా రాకపోతే వాటి పైన కూడా పరిష్కరించుకోవచ్చు అని తెలిపారు. సర్వే నెంబర్లు కూడా ఏమైనా అవకతవకలు ఉంటే ఈ కార్యక్రమంలో పరిష్కరించుకోవచ్చు అని ఆ గ్రామస్తులకి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తపాలెం వీఆర్వో కె.వి రమణయ్య ని ఎన్ని అర్జీలు ఇచ్చారని అడగగా మొత్తం 26 అజీలు ఇచ్చారని అందులో 4 అర్జీలు ఆన్లైన్లో లో వచ్చాయని మిగిలిన అర్జీలు లిఖితపూర్వకంగా 22 అజీలు ఇచ్చారని తెలిపారు.

## సలాం సైనిక పాట ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** సలాం సైనిక చిత్రంలో తల్లికి వందనం సైనిక అంకితం అనే పాటను శ్రీకాళహస్తి మాజీ శాసన సభ్యులు ఎస్సీవీ నాయుడు ఆవిష్కరించారు. చిత్రం నిర్మాత డైరెక్టర్. హీరో సమక్షంలో సినిమాలో రెండో పాటను ఎస్వి వి నాయుడు ఆవిష్కరించి అభినందనలు తెలిపారు. దేశానికి సైనికుల సేవలు నిరుపమానమని. స్థానిక యువతను ప్రోత్సహిస్తూ శ్రీకాళహస్తిలో సినిమా ఇండస్ట్రీ అభివృద్ధి చెందేలా ఆశీర్వాదం ఇవ్వాలని ఎస్వివి నాయుడు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఆయన స్వగృహంలో సలాం సైనిక సినిమాలోని రెండో పాట ఆవిష్కరణ కార్యక్రమాన్ని చేపట్టారు. తల్లికి వందనం సైనికునికి అంకితం అనే పాటను ఆవిష్కరించారు. ఈ పాటను రేపు అధికారికంగా చిగురుపాటి యూట్యూబ్లో అప్లోడ్ చేయనున్నారు. సినిమా డైరెక్టర్ నిర్మాత రచయిత చిగురుపాటి సుబ్రహ్మణ్యం, సినిమా హీరో దేవా సినిమాలో సైనిక ఆఫీసరుగా నటించిన స్థానికుడు డాక్టర్ రవిబాబు ఆధ్వర్యంలో సినిమా పాటను లాంఛనంగా ఎస్వి వి నాయుడు ఆవిష్కరింప చేశారు. ఈ సందర్భంగా సినిమా డైరెక్టర్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ దేశానికి సైనికులు అందించే విశిష్టమైన సేవలను ప్రతి భారతీయుడు గుర్తిస్తూ సైనికులను గౌరవించాలన్న కాన్సెప్ట్ తో సినిమాను చేసినట్లు తెలిపారు. ఈ సినిమా జనవరి 24న రిలీజ్ చేస్తున్నట్లు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు మాట్లాడుతూ సైనికులు సేవలు నిరుపమానమని వారిని ఎల్లవేళలా మనం గౌరీవిస్తూ వారి పట్ల ఎల్లప్పుడూ కృతజ్ఞతా భావంతో ఉండాలన్నారు. శ్రీకాళహస్తికి చెందిన సుమారు 300 మంది ఈ సినిమాలో వివిధ క్యారెక్టర్ లో నటించడం సహకారం అందించడం ఈ ప్రాంతంలో సినిమా ఇండస్ట్రీ బలోపేతం కావడానికి మనం స్థానికులను ఆశీర్వదించి ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ప్రసాద్ నాయుడు, స్థానికులు నరేంద్ర, గోగినేని సురేష్, గల్లా సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలి

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** సైబర్ నేరాలు పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని మహిళా సంరక్షణ కార్యదర్శి దేవి అన్నారు. తొట్టంబేడు మండలం దిగువసాంబయ్యపాళెం ప్రాథమిక పాఠశాలలో మంగళవారం సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవి మాట్లాడుతూ... అపరిచిత వ్యక్తులతో దూరంగా ఉండాలన్నారు. చరవాణిలో ఆన్ లైన్ గేమ్స్, అశ్లీల చిత్రాలు మొదలగు వాటితో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇక ఉపాధ్యాయులు కయ్యూరు బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ... విద్యా విషయాలకు సంబంధించి తప్ప చరవాణిని ఎక్కువగా అలవాటు చేసుకోకూడదన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉపాధ్యాయులకు సన్మానం



**నాయుడుపేట టౌన్, మేజర్‌న్యూస్:** మున్సిపాలిటీ పరిధిలోని బిరదవాడకు చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు కె.సుబ్రహ్మణ్యం,సుగుణమ్మ దంపతులను మంగ ళవారం మాజీ ఏ ఎంసీ చైర్మన్ తంబి రెడ్డి జనార్దన్ రెడ్డి, నాయకులు చెన్నూరు సుబ్బరామిరెడ్డిలు ఘ నంగా సన్మానిం చారు. ఈ సందర్భం గా వారు విశ్రాంత ఉపాధ్యాయులకు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిరదవాడ నీటి సంఘం అధ్యక్షులు పాలవల్లి రవికుమార్,డైరెక్టర్లు తీపలపూడి తిరుపాలయ్య,పేర్నాటి పద్మ, దారా పోలమ్మ,నాయకులు ఎంబేటి ఆదిశేషయ్య, పామంజి రమేష్, పాలవల్లి నాగూరయ్య, పనబాక తేజస్విని,దారా పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## గ్రద్ద గుంట గ్రామంలో 20 గ్రాముల బంగారు ఆభరణాలు అపహరణ

**తడ, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని గ్రద్ద గుంట గ్రామంలో సోమవారం రాత్రి గుర్తుతెలియని దొంగలు ముని కేశవులు ఇంట్లో చొరబడి 20 గ్రాముల బంగారం ఆభరణాలు దొంగిలించుకుని పోయినట్లు ఉప్పల మిత్తి రవి పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివరాల మేరకు ఉప్పల మిత్తి రవి అతని అన్న ముని కేశవులు సూళ్లూరుపేట పట్టణం నందు శ్రీనివాస మెడికల్ షాపును నడుపుతున్నారు. వీరు గ్రద్ద గుంట గ్రామం లో నివాసం ఉంటున్నారు సోమవారం రాత్రి సూళ్లూరుపేట నుండి తన సొంత గ్రామానికి వెళ్లి నిద్రిస్తుండగా ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి ముందు ఉన్న వంటగది తాళం పగలగొట్టి ఫ్రిడ్జ్ మీద ఉన్న బీరువా కాలాలు తో బీరువాలను తీసి అందులో ఉన్న సుమారు 20 గ్రాముల బంగారాన్ని దొంగిలించుకొని వెళ్లినట్లు పోలీసులకు తెలిపారు తడ ఎస్సై కె కొండప నాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## రెవెన్యూ సదస్సులో వచ్చే ప్రతి అర్జీని పరిష్కరిస్తాం...




**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ సదస్సులో వచ్చే ప్రతి అర్జీకి పరిష్కారం చూపిస్తామని తిరుపతి అర్బన్ తహశీల్దార్ భాగ్యలక్ష్మి అన్నారు. మంగళవారం తిరుపతి అర్బన్ పరిధిలోని ఆటోనగర్ నందు రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ రెవిన్యూ సదస్సులో 22శాతం కింద కొన్ని తొలగించాలని, ఆక్రమణలకు గురి అయినా భూములను కాపాడాలని, సర్వే రిపోర్ట్ కొరకు కొన్ని, సర్టిఫికెట్లకు కొన్ని అర్జీలు వచ్చాయని రెవెన్యూ అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అధికారులతో పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని పెన్షన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు నాగరాజు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం స్థానిక పెన్షనర్స్ భవన్లో ఆల్ ఇండియా పెన్షనర్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన సమావేశంలో జిల్లా రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 17వ తేదీ ఆలిండియా పెన్షన్ దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందని పెన్షనర్లు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా స్పందించి పరిష్కరించాలని కోరారు. పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు దసరద నాయుడు, శ్రీరామ్ మూర్తి, రాజారత్నం రెడ్డి, కోదండ నాయుడు, లక్ష్మయ్య మరియు ఈసీ మెంబర్లు పాల్గొన్నారు.

## అధికారులకు ఓరియంటేషన్ శిక్షణ తరగతులు



**తడ, మేజర్‌న్యూస్:** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధ వారం గురువారం రెండు రోజులపాటు మండలంలోని అధికారు లందరూ ఓరియంటేషన్ శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు మంగళ వారం ఎంపీడీవో ఎన్ విజయకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల పరిధిలోని సర్పంచ్ లు, పంచాయతీ కార్యదర్శులు, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, డిజిటల్ అసిస్టెంట్, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లకు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు మహిళా పోలీసులకు మరియు ఎ ఎన్ ఎం లకు నేడు, రేపు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు రెండు బ్యాచ్‌లుగా సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఎన్ .విజయ కుమార్ తెలిపారు ఈ సమావేశానికి ప్రతి ఒక్క ప్రభుత్వ అధికారులు తప్పకుండా హాజరు కావాలని కోరారు.

# కోవూరు నియోజకవర్గానికి మహర్దశ

**కోవూరు, మేజర్‌న్యూస్ :** కోవూరు నియోజకవర్గానికి రానున్న రోజుల్లో మహర్దశ రానున్నదని సాగునీటి కాలువలకు పూర్వ వైభవం వస్తుందని టీడీపీ సీనియర్ నాయకులు ఏటూరి శివరామకృష్ణారెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి. ఇంత మల్లారెడ్డి లుతెలిపారు. కోవూరులోని మండల పరిషత్ కార్యాలయం ప్రాంగణంలో మంగళవారం సదరన్ ఛానల్ డిస్ట్రిబ్యూటరీ ఎన్నికల అనంతరం, వారు మాట్లాడుతూ.. గతంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం రైతులకు సంబంధించిన సాగునీటి కాలువలపై దృష్టి సారించిన దాఖలాలు లేవన్నారు. ఫలితంగా అనేకమంది రైతులు తీవ్ర ఇబ్బందులు గురయ్యారన్నారు. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పార్లమెంట్ సభ్యులు ప్రభాకర్ రెడ్డి సూచనలతో కోవూరు నియోజకవర్గ పరిధిలోని అన్ని సాగునీటి సంఘాలు ఏకగ్రీవంగా ఈ కావడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఈ సాగునీటి సంఘాలకు ఎన్నికైన అధ్యక్షులంతా రైతులేనని రైతు సమస్యలు వారికి



పూర్తిగా తెలుస్తుందన్నారు ప్రస్తుతం ఎంపికైన సాగునీటి సంఘాల అధ్యక్షులు సదరన్ ఛానల్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ పాలకవర్గంపై బాధ్యత ఉందని, ప్రస్తుతం ఎంపికైన వారు వాటిని వమ్ము చేయకుండా సాగునీటి కాలువలకు పూర్వ వైభవం తెచ్చేలా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. నియోజకవర్గాన్ని ఈ విధంగా అభివృద్ధి పథంలో పయనింపచేస్తున్న వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కోవూరుకు ఎమ్మెల్యేగా రావడం కోవూరు రైతుల అదృష్టమన్నారు. కార్యక్రమంలో నేతలు అశోక్‌రెడ్డి, జెట్టి మదన్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, సునీల్ రెడ్డి, బాల్ రవి, నాటకరాణి వెంకట్‌లు ఉన్నారు.

# తమిళనాడు ప్రజలకు టీటీడీ శీఘ్రదర్శన టికెట్లను పునరుద్ధరించాలి



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** తమిళనాడు టూరిజం కార్పొరేషన్‌కు ఎప్పటిలాగే తిరుమల తిరుపతి శీఘ్ర దర్శన టిక్కెట్లను కేటాయించాలని ఆ రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి రాజేంద్రన్ రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని మంగళవారం కలసి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన మంత్రి ఆనంకు లేఖను అందజేశారు. మంగళవారం ఉదయం చెన్నై నుంచి నెల్లూరు మంత్రి క్యాంపు కార్యాలయానికి విచ్చేసిన తమిళనాడు పర్యాటక శాఖ మంత్రి రాజేంద్రన్‌కు మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, పొంగూరు నారాయణ, ఎన్ఎండి ఫరూక్ ఘనస్వాగతం పలికారు. వేదపండితుల వేద ఆశీర్వాచనాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా 1974వ సంవత్సరం నుంచి తమిళనాడు టూరిజం డెవలప్‌మెంటు కార్పొరేషన్‌కు టిటిడి దర్శన టిక్కెట్లను కేటాయిస్తుందని, దీంతో తమిళనాడులోని భక్తులు చాలామంది ఈ అవకాశాన్ని వినియోగించుకుంటూ శ్రీవారిని దర్శించుకుంటున్నారని చెప్పారు. ఎటువంటి ఇబ్బందులు లేకుండా తమ ప్రభుత్వం టీటీడీ కల్పించిన అవకాశాన్ని భక్తుల సేవ కోసం వినియోగిస్తున్నట్లు తమిళనాడు టూరిజం మంత్రి రాజేంద్రన్ మంత్రి ఆనంకు వివరించారు. అయితే ఇటీవల అన్ని టూరిజం కార్పొరేషన్లకు ఈ శీఘ్ర దర్శన టికెట్ల కోటాను టీటీడీ బోర్డు రద్దు చేసిందని, దీనిని వెంటనే పునరుద్ధరించేందుకు చర్యలు చేపట్టాలని ఆయన మంత్రి ఆనంకు విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన మంత్రి ఆనం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కావలి ఎంఎల్ఏ దగ్గుమాటి కావ్య కృష్ణారెడ్డి, ఉదయగిరి ఎంఎల్ఏ కాకర్ల సురేష్, ఆర్డీవో అనూష తదితరులు పాల్గొన్నారు.

# 15వ ఆర్థిక సంఘం గ్రాంట్లలో రాష్ట్రానికి అందిన నిధులెన్ని.. ఎంపీ వేమిరెడ్డి



**నెల్లూరు, కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** 15వ ఆర్థిక సంఘం నిధులలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని స్థానిక సంస్థలకు మొదటి విడత అందించిన నిధులు ఎన్నని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి లోక్‌సభలో ప్రశ్నించారు. నిధులు విడుదల అయిన విషయం వాస్తవం అయితే.. ఆంధ్రప్రదేశ్‌కు విడుదల చేసిన టైడ్, అన్ టైడ్ గ్రాంట్ల వివరాలు తెలియజేయాలని కోరారు. ఎంపీ వేమిరెడ్డి ప్రశ్నలకు కేంద్ర పంచాయతీరాజ్ శాఖ సహాయ మంత్రి ఎస్‌పీ సింగ్ భఘేల్ లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. గ్రామీణ స్థానిక సంస్థల కోసం 2024-25 ఆర్థిక సంవత్సరానికి 15వ ఆర్థిక సంఘం సిఫార్సు చేసిన గ్రాంట్ల మొదటి విడతను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి విడుదల చేసినట్లు ఆయన సమాధానం ఇచ్చారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్‌కు 593.26 కోట్లు టైడ్ గ్రాంట్, 395.51 కోట్ల అన్‌టైడ్ గ్రాంట్లను అందించినట్లు వివరించారు. వీటిల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జిల్లా పంచాయతీలు, బ్లాక్ పంచాయతీలు, గ్రామ పంచాయతీలకు వరుసగా 70శాతం, 15శాతం, 15శాతం నిష్పత్తిలో అందించబడతాయని సమాధానం ఇచ్చారు.

# వక్ఫ్ బోర్డు చైర్మన్‌గా అబ్దుల్ అజీజ్



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** విజయవాడలోని వక్ఫ్ బోర్డ్ కార్యాలయంలో మంగవారం వక్ఫ్ బోర్డ్ చైర్మన్ ఎన్నిక కోసం బోర్డ్ మీటింగ్ నిర్వహించారు. కార్యక్రమానికి బోర్డ్ సభ్యులలో ఒకరైన ప్రకాశం జిల్లా కలెక్టర్ తమీం అన్సారియ నిర్వహణ అధ్యక్షత వహించి, ఎన్నికల ప్రక్రియను నిర్వహించగా సభ్యులలో ఒకరైన నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్‌ను ఏకగ్రీవంగా చైర్మన్‌గా ఎన్నుకున్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. వక్ఫ్ బోర్డును పునర్నిర్మించిన చంద్రబాబుపై ఆరోపణలు చేశారని దేవుడు ఆస్తులు కాపాడే బోర్డుకు చంద్రబాబు జీవం పోశారని, వక్ఫ్ ఆస్తులను కాపాడటమే కాదు ఆదాయం సృష్టించి సమాజానికి ఉపయోగపడేలా చేయాలని వక్ఫ్ ఆస్తులను కాపాడే బాధ్యత ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు, బోర్డు పైన ఉందని తెలిపారు. దేవుడి ఆస్తులను కాపాడే బాధ్యత ఇస్తున్నాను.. జాగ్రత్తగా కాపాడు అని చంద్రబాబు చెప్పారని అబ్దుల్ అజీజ్ తెలిపారు.

# అయ్యప్ప గుడిలో మండల పూజలు



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** స్థానిక వేదయపాలెంలో వేంచేసియున్న వేద శాస్త్ర స్వామిఅయ్యప్ప స్వామి దేవస్థానంలో అయ్యప్ప స్వామి వారికి కేరళ సాంప్రదాయ కార్తీకమాస మండల పూజలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఉదయం పాలాభిషేకం, మహాగణపతి హెూమం, ఉష పూజ, నవకాభిషేకం, ఉచ్ఛపూజ, శ్రీ వేలి ఉత్సవం, సాయంత్రం మహాదీపారాధన, భగవతి సేవా, అత్తాళ్ళ పూజ, శ్రీ వేలీ ఉత్సవం, పడి కర్పూరం, హరివరాసనం,కార్యక్రమాలు కేరళ తంత్రులచే ఘనంగా జరిగాయి. మండల పూజలకు బండి రాజారామ మోహన్ రెడ్డి మంజువాణి దంపతులు మధ్యాహ్నం అన్నదానం ఉభయకర్తలుగా సాదు వంశీధర్ సుమలత దంపతులు, బోడె బ్రహ్మానంద రెడ్డి విజయలక్ష్మి దంపతులు కాగా అయ్యప్ప స్వామి భక్తులకు రాత్రి బిక్ష కార్యక్రమంకు దాతలుగా వెంకటేశ్వర్లు సురేఖ దంపతులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు గూడల శేషగిరిరావు, కార్యదర్శి కత్తుల వెంకటరత్నం, కోశాధికారి గడ్డం రత్నయ్య, కత్తి మోహన్ రావు, గడ్డం విజయకుమార్, పావలా ప్రసాదు పలువురు అయ్యప్ప స్వాములు భక్తులు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా మద్యం అమ్మకాలు



**కలిగిరి, మేజర్‌న్యూస్ :** చిన్నపిల్లలకు మద్యం విక్రయాలు సాగిచడం విశేషం. మద్యం షోపులవారే పల్లెలో మరి అడిగి బెల్టుషాపులకు మద్యం విక్రయాలు జోరుగా సాగిస్తున్నారు. ఇదేమనినడిగే నాథుడేలేడని ఆయ గ్రామాల ప్రజలు వాపోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం బెల్ట్ షాపులపై కఠిన చెర్యలు తీసుకోవాలని ఆ శాఖ అధికారులకు ఆదేశాలు ఇచినప్పటికీ వారు మాత్రం చూసి చూడనట్లుగా వయవహరిస్తున్నారని విమర్శలు ఉన్నాయి. కలిగిరి ఎక్సైజ్ ఆఫీస్‌కు కూతవేటు దూరంలో మెయిన్ రోడ్ పై బెల్ట్ షాప్ విక్రయాలు జరుగుతుంటే ప్రజలనుండి విమర్శలు వస్తున్నాయి. సంబంధిత శాఖ అధికారులు ఇప్పటిన జోక్యం చేసుకొని బెల్ట్ షాప్‌లని నియంత్రిచాలు కలిగిరి మండల ప్రజలు కోరుతున్నారు.

# డ్రైనేజీ సమస్యలకు త్వరలోనే పరిష్కారం



**కోవూరు, మేజర్‌న్యూస్ :** కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆదేశాలతో కోవూరు గ్రామపంచాయతీ పరిధిలోని బూత్ నెంబర్ 135లో దొమ్మర పాలెం, సాయిబాబా మందిరం వీధి నందు కొంతకాలం నుంచి వర్షాకాలంలో డ్రైనేజీ కాలువలు నీళ్లు వెళ్ళక, అనేక సమస్యలు వలన ప్రజలకు ఇబ్బంది కలుగుతుంది. కోవూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి ఈ సమస్యల్ని త్వరలోనే పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది వారి వెంట బూత్ కన్వీనర్ నాటకరాణి వెంకట్, సెక్షన్ ఇన్‌చార్జులు మన్నేపల్లి బాబు, మన్నేపల్లి రాజేష్, మన్నేపల్లి శంకర్, మన్నేపల్లి రమేష్, మన్నేపల్లి విజయ్ కుమార్ పొంగూరు సుబ్రహ్మణ్యం షేక్ సాదిక్‌లు ఉన్నారు.